స్కెచ్

# పరాధీనపడిన జంట

ఆర్. యం. చిదంబరం

ఆఫీసునుంచి రామనాథం యింటికి రాగానే తల్లి "ఏరా! కాంతాన్ని పెళ్ళి చేసుకుంటావురా?" అని అడిగింది.

"ఏం! ఇప్పుడంత అవసర మేమొచ్చింది?" విసుక్కుంటూ జవాబిచ్చాడు రామనాథం.

"అదేమిట్రా. ఎప్పుడడిగినా అలాగంటావు. పెళ్ళి చేసుకోక బ్రహ్మచారిగా ఉంటావా? చాల్లే,ఎవరన్నా వింటే నవ్విపోగలరు.కోడలూ నువ్వూ చిలకాగోరింకల్లా ఉంటూంటే చూస్తూ మురిసిపోవాలని నే ననుకుంటే నువ్విలాగంటావు. మాతృ హృదయాన్ని కష్ట పెట్టడం మంచిది కాదురా. కాంతం తండ్రి లేడూ–సుబ్బయ్య. అతను కాంతాన్ని నీ కిస్తానంటున్నాడు."

రామనాథం జవాబు చెప్పకుండా తన గదిలోకి పోయాడు. తల్లి ఒక్క నిట్టూర్పు విడిచి వంట గదిలోకి ప్రవేశించింది.

రామనాథం మెదడు అతని కిష్టంలేకపోయినా ఆలోచింప సాగింది. అతను కాంతాన్ని చాలాసారులు చూచాడు. యౌవనం వచ్చేసరికి ఎంత అందవికారియైన అమ్మాయిలో కూడా ఒక కొత్త సొగసు వస్తుంది. కాంతం కూడా ఈ తరగతికి చెందినదే. కాంతం ఏమంత అందాలరాసి? ఏమీలేదు. అసలే మేఘవర్ణం. దానిని కప్పిపుచ్చటానికి బూడిద రాసుకుంటుంది. ప్రక్క పాపిడి తీసి తల పైకి దువ్వుతుంది. ఇంకా కృత్రిమ సౌందర్యాన్ని పెంపొందించుకుంటుంది. ఇవన్నీ కలిసి ఆమెను కొద్దిగా ఆకర్షణీయంగా చేస్తాయి. కాని సహజ సౌందర్యానికి విలువయిచ్చే రామనాథం మనస్సు కాంతంమీది కెలాగ మరలుతుంది?

"రామనాథం! ఒరేయ్ రామనాథం!"

రామనాథం ఉలిక్కిపడి లేచాడు. కంఠస్వరాన్ని బట్టి మిత్రుడు రమణ వచ్చాడని గుర్తించాడు.

"రావోయ్ రమణా!" అన్నాడు.

రమణ లోపలికి వచ్చాడు. ఇద్దరూ కాసేపు కబుర్లు చెప్పుకున్నారు. రమణ వెళ్ళడానికి లేస్తూ శుభలేఖ అందిచ్చాడు. రామనాథం శుభలేఖ చూచాడు. రమణకు పెళ్లి. ఎక్కడ చూచినా పెళ్లి. పెళ్లి. వధువు ఫొటో చూచాడు. ఏమంత సౌందర్యవతి కాదు. కాని మొత్తానికి ఆమెకు రమణకు జంట కుదరలేదనిపించిందతనికి.

"తప్పకుండా రావాలి రామనాథం! స్వయంగావచ్చి ఆహ్వానిస్తున్నాను. తప్పకుండా రావాలి" పదేపదే ఆహ్వానించి వెళ్లిపోయాడు.

రమణకు ఆ అమ్మాయెలాగ నచ్చింది? వీళ్ళకు మొదటినుండీ ఏమైనా ప్రేమ ఉందా? చూస్తే ఆ అమ్మాయి పల్లెటూరి పిల్లలాగుందే? యెడ్యుకేటెడ్ అయితే అందుకవకాశముంది. ఒకవేళ తల్లిదండ్రులే సంబంధాన్ని నిర్ణయించి పెళ్లి చేసుకోమని నిర్బంధించారేమో! లేక రమణకు సౌందర్యోపాసన అంటే యేమిటో తెలియదేమో! 'అందం తీరని వైరమ'న్న మాట అతని హృదయంలో బాగా నాటుకు పోయిందేమో! బహుశా అతనామెలో వింత సౌందర్యాన్ని చూడగలిగాడేమో! ఎవడి మనస్తత్వం యెటువంటిదో?

ఎంత యోచించినా రామనాథానికి రమణ మనస్తత్వం అర్థంకాలేదు. రామనాథం అప్సరస వంటిది తన భార్య కావాలనుకుంటాడు. తాను గాలిమేడలు కడుతున్నాడని తెలుసు. కాని వాటిని గాలిమేడలుగా భావించడు. అవన్నీ దివ్యసౌధాలుగా తన కళ్లయెదుట మెరుస్తాయని విశ్వసిస్తాడు. అవునుమరి. భవిష్యత్తుమీద విశ్వాసం లేకపోతే యీనాడు భారతదేశం జనాభా సగానికి సగం తరిగేదేమో!

రామనాథానికి తన గదంతా తమస్సుతో నిండిందన్న విషయం కూడా తెలియదు.

"ఈ విషయం సీరియస్‌గా తీసుకోండి. మీరు పెళ్ళికొడుకుని చూసినట్టు లేదు. చూస్తే ఒప్పుకోరనుకుంటాను."

"చూడకేం, శుభ్రంగా చూశాను. దగ్గరగా చూశాను."

"అతనికి అరవై ఐదో ఏడుట. పదేళ్ళ క్రింద పక్షవాతం వచ్చిందట."

"ప్రస్తుతం కీళ్ళ వాతం. ఎడంకన్ను గుడ్డి."

"అన్నీ తెలుసుండే మీరు చేసుకుంటున్నారన్నమాట!"

"అయ్యో! మీ తెలివి తక్కువ దేముడెత్తుకుపోనూ. యింకా బోధపడలేదుటండీ మీకు! నేను వాడిని కావండీ ఐరిస్త, వాడి అక్కని! ఆ తరువాత మంచికీ చెడ్డకీ మీలాంటి వారు ఉండనే ఉన్నారుగా!"

కుడి చెయ్యి రఘు మెడ చుట్టూ వేసింది శ్యామల. ఆ చేతినితీసి విదలించి పారేసి "ఛీ" అనుకున్నాడు రఘు.

* * *

"ఇదిగో. యిటు చూడండి."

రఘు మాటలు విని రంగనాయకులు యిటు తిరిగాడు.

"మీకే ఓ ఆడపిల్ల వుంటే, ఆవిడ గొంతుని కోసి, బ్రతుకంతా పాడుచేసి మీరిలాగే చేద్దురా?"

"నా కడుపున ఒక కాయే కాస్తే, నేను పెళ్ళే చేసుకోకపోదును రఘూ!"

"అదేమిటి? దానికీ దీనికీ ఏం సమ్మంధం?"

"ఓయి వెర్రినాయనా, నీ కింకా యీ ప్రపంచ పద్ధతులు సరిగ్గా తెలిసినట్టు కనిపించవు. తెలుస్తే యిలాంటి పనికి పూనుకోవు. నేనెందుకనుకున్నావు పెళ్ళి చేసుకుంటూంటా? ఈ వయసులో స్త్రీ సౌఖ్యాలకోసమా? శ్యామల అందచందాలకోసమా? డబ్బు, నాయనా డబ్బు! అన్నిటికీ సంబంధం యిదే అని తెలుసుకో. నా తమ్ముడితో, మరదలితో తెగతెంపులు చేసుకున్నాను. వారు నన్ను పెట్టిన బాధలు, అనుభవింప జేసిన అశాంతి అటువంటివి. ఈ ఆస్తి నాతదనంతరం నా తమ్ముడికి కాకుండా చెయ్యాలనే నేను పెళ్ళాడుతూంట. వాడు తక్కువవాడా? "ఆ ఆస్తి నాకెలా రాదో నేనూ చూస్తాను. ఇదిగో యివాళే మా స్నేహితుడు 'వేణు'కి యీ పెళ్ళి ఎలాగైనా తప్పించమని రాస్తూ నూరురూపాయిలు పంపుతున్నాను. వాడు దేవాంతకుడు- ఈ పెళ్ళి ఎలాగా తప్పించేస్తాడు" అని యెగురుకుంటూ వచ్చి సవాలు చేస్తున్నాడు."

"వేణు! వేణుకి ఈ పెళ్ళి తప్పించెయ్యమని పెళ్ళికొడుకు తమ్ముడు లంచం పంపేడా?" రఘు బుర్ర గిరగిరా తిరుగుతోంది. ఆ తరవాత రంగనాయకులు అన్నమాటలు అతనికి వినిపించనే లేదు.

"నాయనా రఘూ, నీ పట్టుదలని నేను ప్రశంసిస్తున్నాను. కాని ఒక్క అభిమానంతో కూడిన హెచ్చరిక. చీకటిలోంచి వెలుగులోకి రాగానే మొదట కొద్దిసేపు కళ్లు చీకట్లు కమ్ముతాయి. ప్రతీపనీ పూర్తిగా తెలియకుండానే అందులోకి దిగకు నాయనా"

రఘు సెలవు తీసుకుని రోడ్డుమీద పడ్డాడు. అడుగుకంటే అనేకరెట్లు అధిక వేగంతో చలించే భావపరంపరతో అతను అడుగు ముందుకు వెయ్యలేకపోయాడు.

"డబ్బు! డబ్బు!! డబ్బు!!! ఈ ప్రపంచంలో న్యాయం, ధర్మం, సభ్యత, సంఘబాధ్యత అన్నీ దానిముందు దిగదుడుపేనా? శ్యామల రంగనాయకుల్ని దేన్ని చూసి వరించింది? రంగనాయకులు శ్యామలను దేనికోసం పెళ్ళాడుతున్నాడు? ఇంతెందుకు? తన మిత్రుడు సంస్కరణ అనే మసిపూసి తన్నెందుకు పంపించాడు? ధనమే సాధనగాగల యీ సంఘాన్ని యెలా ఉద్ధరించడం? లక్ష్మీకటాక్షమే లక్ష్యంగాగల యీ సమాజాన్ని యెలా బాగు చెయ్యడం? తను ఇన్ని అవమానాలు భరించడం ఏ ప్రతిఫలం కోసం? ఇన్ని సాలీళ్ళు గుమిగూడిన యీ బూజు నెలా దులపడం? స్వలాభం, స్వార్థం కొంచమయినా లేకుండా యెవరూ ఏపనీ చెయ్యకపోతే దేశం ఏమౌతుంది?"

"ఇలాంటి సమాజంలో నేనెందుకూ?" అనుకున్నాడు రఘు. చావలేక చచ్చినట్టు బతుకుతున్నాడు రఘు!

"దీపం లేకుండా కూర్చుని ఏమిటాలోచిస్తున్నావ్?" అని తల్లి దీపం తీసుకొచ్చి బల్లమీద పెట్టింది.

"పోనీ, వాసంతి బాగుంటుందిరా? ఎవర్నీ పెళ్ళి చేసుకోనని బ్రహ్మచర్యం గడుపుతావా? ఎవరి నుద్ధరించటానికిరా ఈ బ్రహ్మచర్యం?" అని దిగులుగా ప్రశ్నించింది తల్లి. అతను మౌనంగానే ఉన్నాడు.

వాసంతి. ఆమె మాత్రం ఏంబాగుంటుంది? అయినా కాంతాని కన్న కొద్దిగా మెరుగు. ఆమె కూడా నవనాగరిక యువతే. సహజ సౌందర్యానికి ప్రాముఖ్యమిచ్చేవాడి యెదలో ఈ భావాలకు తావెక్కడుంది? వాసంతిని కూడా ప్రక్కకు నెట్టేశాడు రామనాథం.

అయితే ఇంకెవరిని కట్టుకుందామని? జీవితంలో ఎవరినో ఒకర్ని పెళ్ళాడి సంసార సాగరంలో కాలు పెట్టాలి గదా! అతని కోసం అప్సరస దిగవస్తుందా? అతను తన ఊహలో అప్సరసను కలుసుకొన్నట్టు, లేక తనను అప్సరసలు దొంగిలించి తీసుకుపోయి తన ప్రేమ కోసం ప్రాధేయ పడ్డట్టు చిత్రించుకునేవాడు. వెంటనే అతనిలోనే ఒక ప్రశ్న జనించేది. "నాలో ఏ సుగుణముందని నన్ను దేవకన్యలు ఎగేసుకు పోతారు? నేను మన్మథుడంతటి వాడినా?" దానికి సమాధానం లభించక తికమక పడేవాడు. దాంతో ఆ ఊహాసౌధం కూలిపోయేది. గాలి మేడలు కట్టడంలో అందం, ఆనందం ఉన్నా దానితో సంతృప్తిపడేవాడొక్కడూ లేడు. కార్య రంగంలోకి దిగితే తన సౌధాలన్నీ కేవలం నీడలే కాని యథార్థమైనవి కావని గుర్తిస్తాడు.

ప్రతివాడు ఆశించేది అందాల రాసి తనకు భార్య కావాలని. తన భార్య ఆఫీసునుండి రాగానే, చిరునవ్వుతో ఆహ్వానించి ఆప్యాయంగా ఆదరిస్తుందని మెదడులో చిత్రించుకుంటాడు. కాని యథార్థ స్థితిని రుచిచూస్తే ఆలోచనలన్నీ తారుమారు కావచ్చు. ఆశయాలు గంగపాలు కావచ్చు. భార్య నవనాగరికురాలయితే భర్త ఆఫీసునుండి వచ్చేటప్పటి కింటి దగ్గరే ఉండదు. ఎవరిదారి వారిది. దానిలో ఏం సౌఖ్యం ఉంది? వంటకి పనిమనిషన్నా ఉండాలి లేక అయ్యరు హోటలునుండి కారియరన్నా రావాలి. అతనుకట్టే గాలిమేడల కంతేలేదు. కామాక్షి బాగా లేదన్నాడు. కాంతం నచ్చలేదన్నాడు. వాసంతి అందాల రాసి కాదన్నాడు. ఇలాగ అందర్నీ కాలదన్నేవాడి వివాహభవిష్యత్తు ఏమిటి?

* * *

"ఇంతకీ శంకరంగారేమంటారు?"

"వారబ్బాయిని ఒప్పిస్తానంటున్నారు. ఏమయినా మన వాసంతిని రామనాథానికే యివ్వాలని నే ననుకోవడం. కానతను ఒప్పుకోవటంలేదు. ఏంచేస్తాం! అయినా శంకరంగారు చెప్పిచూస్తా నంటున్నారు. ఆడపిల్లను కన్న తలిదండ్రులం కనుక ఆయన్ను బ్రతిమాలవలసి వచ్చింది"

తల్లిదండ్రుల సంభాషణ వాసంతికి కర్ణకఠోరమైంది. ఏమిటీ వేధవగోల, యెప్పుడు చూచినా తన పెళ్ళి మాటలు. ప్రతివాడు తన్ను చూచిపోవటం, నచ్చలేదని ఉత్తరం వ్రాయటం, ప్రతిసారి తాను శృంగారించుకుని వాళ్ళముందు ఖైదీలాగ నిలబడటం; అంతా నరకంలా ఉంది. వీళ్ళంతా మన్మథులు గాబోలు!

అయినా వాసంతికి మాత్రం రామనాథాన్ని చేసుకోవటం ఇష్టముంది గనుకనా? తనకి పెళ్ళి వద్దని తల్లితో హోరాహోరి పోరాడింది రాత్రి. కాని తల్లి వింటేగా, ఉరిపోసుకు చస్తానంది. ఈమాట వాసంతి నోరు తెరవనీయకుండా చేసింది.

"రామనాథం ఏం బాగుంటాడు? చదువుకుంటే చాలా మరి? ఏదో దిగులుగా ఉన్నవాడికిమల్లే ఉంటాడు. అతని ముఖంలో సంతోషరేఖ ప్రకాశిస్తుండగా ఎన్నడూ చూడలేదు. ఒక్కసారైనా సూటువేసుకుని టీకుటాకుగా నడిచాడా? నాగరికతంటే తెలియని మనిషి. అంతకంటే అడవిమనిషి బాగుంటాడేమో!

వాసంతి ఆలోచనలు ఇలాగ సాగిపోయాయి. గాలి మేడలు కట్టడంలో ఆమె మాత్రం తక్కువా? కాని వాటిని సాధించే మార్గం గురించి ఆమె యెన్నడూ యోచించలేదు.

యోచించవలసిన ఆవశ్యకత లేదు. ఆమె భర్త ఎం. ఏ. పట్టం తగిలించుకున్నవాడై వుండాలి. ఎం. ఏ. డిగ్రీకి తగ్గకూడదు. మంచి అందగాడై వుండాలి. డబ్బున్నవాడై వుండాలి. ఇవీ వాసంతి తనకు కాబోయే భర్తకుండవలసిన లక్షణాలని నిర్ణయించుకుంది. ఇన్ని సలక్షణాలు కల భర్త లభిస్తాడనే నమ్మకం ఆమె కుంది. కనుకనే రామనాథంలాంటి వారిని తిరగ్గొట్టింది.

ఒకమాటు వాసంతిని చూడటానికి వచ్చిన వరునికి ఆమె ఊహించుకున్న లక్షణాలన్నీ ఉన్నాయి. కాని అందంమాత్రం లేదు. అతన్నెలాగ వరిస్తుంది? మరొక కుర్రాడుఅచ్చంగా ఆమె ఊహాలోలాగే ఉన్నాడు కాని బీద వాడు. వాసంతి అర్ధాంగీకారాన్ని తెలియ చేసినా తలిదండ్రులు ఈ పెళ్ళికి ఒప్పుకోలేదు. "మన అమ్మాయికి బొత్తిగా బుర్రలేదండి. ఎవడొచ్చినా పెళ్ళి చేసుకోనంటోందే. దీని మనసు మార్చట మెలాగండీ? నాకేమీ తోచటం లేదు. అంతా "ఇన్నేళ్ళు వచ్చినా ఇంకా పెళ్ళి చేయకుండా ఉంచారే?" అనడుగుతున్నారు. ఏంచెప్పేది? మన ఊరి బాంక్‌లో పోస్టు ఖాళీ అయిందట అక్కడ పని చేస్తానంటోంది" తండ్రి ఉగ్రుడై పోయాడు. "ఎంతవరకు వచ్చింది! అమ్మ-బాబోయ్! ఇంకేమున్నా ఉందా? పెళ్ళి చేయకుండా ఇంట్లో ఉంచుకున్నందుకే లోకం ఇంత హంగామా చేస్తోంది గదా! ఇక వయసువచ్చిన దాన్ని ఆఫీసుకు పంపిస్తే ఉండనిస్తారా వీళ్లు! నా తల యెగిరిపోతుంది. నాగౌరవం మంటగలుస్తుంది."

తండ్రి ఇంకా ఏదో అరుస్తున్నాడు. లోకం మీద వాసంతికి కోపం ముంచుకొచ్చింది.

"నువ్వు లోకాన్ని కాదనలేవు. కాని లోకం నిన్ను కాదనగలదు. లోకానికి అనుగుణంగా నడచుకుంటేనే నీ జీవితం సాఫీగా సాగిపోతుంది. నీ ఆశయ సాధనకు లోకానికి యెదురీదకు" ఎంత చక్కగా చెప్పాడు హామ్లెట్! అవును బ్రతికినంత కాలం ఉన్న స్వల్ప ఆనందాన్ని అనుభవించటం మంచిది. ఆశయసిద్ధి కాకపోతే వేదాంతంలోనికి దిగటంకన్నా మరొక ఉత్తమ మార్గంలేదు. ఆశయ సిద్ధి హృదయ నిర్మలత్వంమీద ఆధారపడి ఉంటుంది. రాజ్య పాలకులకు తొంభైతొమ్మిది ఆశయాలుండవచ్చు. కాని హృదయంలో కలుషమున్నంత కాలం ఆ ఆశయాలవల్ల ప్రయోజన మేముంది?'

వాసంతి మనసు మారింది. తనకు ఏది ప్రాప్తముయితే అది జరుగుతుందనుకుంది. రామనాథం అంగీకరిస్తే అతన్నే వివాహం చేసుకుందామని నిర్ణయించుకుంది.

రామనాథం కూడా తన సౌధాలు ఊహాసౌధాలనుకున్నాడు. కాని ఏ క్షణాని కాక్షణం భవిష్యత్తుమీద ఉజ్జ్వలమైన ఆశ కలుగుతూనే ఉంది. అద్దం ముందు నిలబడి ఒక్కసారి తన రూపురేఖలను పరీక్ష చేసుకున్నాడు. తనకేమున్నా అందం ఒలుకుతుందా? ఏంలేదు. తనూ సాధారణ మానవుడే. అయినా బ్రహ్మ అపురూప సౌందర్యాన్ని కొందరికి ప్రసాదించలేదు. మరి రంభవంటి సుందరవతి తనకు లభించాలని ఆశించటంలో అర్థమేముంది? తన అందానికి వాసంతి అందం తీసిపోదని గ్రహించాడు.

అచిరకాలంలో వాసంతి రామనాథాల వివాహం వైభవోపేతంగా జరిగింది. ఇద్దరి భావాలలో కలిగిన పరివర్తన వారికితప్ప మరెవ్వరికీ తెలియదు.

దేశంలో రెండేరెండు నియోజకవర్గాలలో ఓటర్లు ముగ్గురు సభ్యులను ఎన్నుకోవలసి వుంటుంది. అవి ఒకటి బెంగాల్‌లో రెండోది బొంబాయిలో. 666 నియోజకవర్గాలలోని ఓటర్లు ఇద్దరేసి ప్రతినిధులను అసెంబ్లీకి, లేదా పార్లమెంటుకు యెన్నుకోవలసి వుంటుంది. దేశం మొత్తంమీద అసెంబ్లీకి సభ్యులు 3283. వీరిలో ఏకసభ్య నియోజకవర్గంనుండి ఎన్నుకోబడేవారు 1987 గురు. మిగిలిన బహుళసభ్య నియోజకవర్గాలలో జనరల్ ప్రతినిధులు 648 మంది, షెడ్యూల్డు తరగతుల ప్రతినిధులు 477 గురు, షెడ్యూల్డు ట్రైబ్సు ప్రతినిధులు 171.